నేటి దినపత్రిక
సూర్య
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
సోమవారం11 డిసెంబర్ 2023 పేజీలు 8

# కార్తీక వనభోజనాలే ఆర్యవైశ్య ఐక్యతకు నిదర్శనం

## - ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య అధ్యక్షులు ముక్కాల ద్వారకనాథ్.





**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించే కార్తీక మన మహోత్సవాల వేడుకల్లో భాగంగా నిర్వహించిన అఖండ ఆర్యవైశ్య కుటుంబ వేడుక అట్టహాసంగా సాగింది, నగరంలోని ఎన్టీఆర్ నగర్ వద్ద గల యస్ వి జి యస్ కళాశాల ప్రాంగణం నందు అంగరంగ వైభవంగా కళాత్మకంగా రూపొందించిన ప్రాంగణంలో 10,000 మంది ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ముక్కాల ద్వారకనాథ్ మాట్లాడుతూ, కార్తీక మాస వనభోజన మహోత్సవం తరతరాలుగా మన సంస్కృతిలో భాగం అన్నారు. ప్రస్తుతం చిన్న కుటుంబాల నేపథ్యంలో ఆర్యవైశ్యులు అందరూ ఒకే కుటుంబ సభ్యులుగా హాజరై ఆర్యవైశ్య ఐక్యతను చాటారని ఆయన అన్నారు. పేద, గొప్ప తారతమ్యం లేకుండా కార్తీక మాసం మహోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించిన నాలుగు రోజుల్లోనే భారీ స్థాయిలో ఈ వేడుకలను శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. రాబోవు తరాలకు మన సాంస్కృతి సాంప్రదాయాలను అందించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని వివరించారు. ఆర్యవైశ్య ఐక్యతను కొనసాగించడంలో ఇలాంటి సామూహిక కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఈ యొక్క వ్రతంలో సుమారు 650 మంది

మిగతా 2లో

# ముఖ్యమంత్రి దయవల్లే మంత్రి స్థాయికి చేరుకున్నా

## - మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహం, దయవల్ల ఎమ్మెల్యే ,మంత్రిని అయ్యానని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం స్థానిక ఒక హోటల్లో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో1978-79 సంవత్సరంలో పొదలకూరులోని దువ్వూరు నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగింది. ఈ పూర్వ విద్యార్థుల కలయికలో కాకాని గోవర్ధన్ రెడ్డి తో పాటు డిఎన్ఆర్ ఉన్నత పాఠశాలలో చదివిన అనేక మంది హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 2014, 2019 సంవత్సరాల్లో జరిగిన ఎ్నకల్లో జగన్మోహన్ రెడ్డి బీఫామ్ ఇవ్వడంతో ఎమ్మెల్యేగా గెలిచానని ఆ తరువాత మంత్రి పదవి కూడా ఇచ్చి 4 శాఖలను కేటాయించారని ఆయన పేర్కొన్నారు. ఆయా శాఖలలో తనతో పాటు 18 మంది ఐఏఎస్ అధికారులు పనిచేస్తున్నారని చెప్పారు.తన చిన్నప్పుడు తను ఐఏఎస్ చేయాలని తన తండ్రి కోరుకున్నారని అయితే తనకు చదువు అంటే ఇష్టం లేక చదువు మానుకోవాలనుకున్నానని పెద్దల, ఉపాధ్యాయుల

మిగతా 2లో

# రూ.100 కోట్లు మింగేశారు. కానీ మరమ్మతులకు దిక్కు లేదు

- మంత్రి కాకాణి, అధికారుల నిర్లక్ష్యంతో కనుపూరు కాలువ రైతులకు కష్టాలు

- వెంకటాచలం మండలం కందలపాడు వద్ద కనుపూరు కాలువ పరిశీలన సందర్భంగా మీడియాతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** కందలపాడు సమీపంలో కనుపూరు కాలువ 40.7 కిలో మీటరు వద్ద సైఫన్ సైడ్ వాల్ ధ్వంసమై ఏడాది గడుస్తున్నా ఇరిగేషన్ అధికారులకు పట్టడం లేదు .చెరువులోని నీరు కాలువలోకి వెళ్లిపోకుండా రైతులు ఇసుక బస్తాలతో కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇసుక బస్తాలేసినప్పటికీ నీరు లీక్ అవుతుండటంతో ఆయకట్టు పరిధిలోని 300 ఎకరాల పంట సాగు కష్టమవుతోంది.రూ.50 వేలు ఖర్చుపెట్టి సైడ్ కాలువ కట్టేందుకు కూడా దిక్కులేకుండా

మిగతా 2లో

# రైతులకు సమృద్ధిగా సాగునీరందించాలన్నదే లక్ష్యం,సంకల్పం

## - సమిష్టికృషితో ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ - ఎమ్మెల్యే "మేకపాటి"





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో రైతులందరకీ సమృద్ధిగా సాగునీరందించాలన్నదే తన లక్ష్యం, సంకల్పం అని స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన 1400ఎకరాలకు సాగునీరందించే ఎత్తిపోతలపథకం (కనుపూరుపల్లివద్ద) రెండేళ్ళుగా నిరుపయోగంగా ఉండగా సమిష్టికృషితో పునరుద్ధరించగా ఆదివారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నీటిని విడుదల చేసి పున:ప్రారంభించారు. వివిద మరమ్మత్తులకుగురై ఈ పథకం ద్వారా రెండేళ్ళుగా సాగునారందకుండా నిరుపయోగంగా ఉండగా ఆ విషయాన్ని స్థానిక వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి తమవంతుగా ఏడిఎఫ్‌నుండి 5లక్షల రూపాయలు సమకూర్చడంతోపాటు కలెక్టర్‌తో చర్చించి 5లక్షల రూపాయలు మంజూరు

మిగతా 2లో

# ముఖ్యమంత్రి దయవల్లే మంత్రి స్థాయికి చేరుకున్నా

ప్రోత్సాహం వల్ల 10 వ తరగతి ప్రథమ శ్రేణిలో పాసయ్యాను అన్నారు . ఆ రోజుల్లో ఫస్ట్ క్లాస్ వచ్చినా వి ఆర్ కాలేజీలో సీట్ రావడం చాలా కష్టమైందని వెయిటింగ్ లిస్టులో సీట్ తెచ్చుకుని ఇంటర్మీడియట్ చదివాను అన్నారు. ఒక సంవత్సరం వృథా అయ్యింది అన్నారు .ఆ సమయంలో చదువు మానడం తప్పిదమని గ్రహించి కర్ణాటకలో ఇంజనీరింగ్ పూర్తి చేశానని, వివాహం అయిందని ,తనకి ఇద్దరు ఆడ పిల్లలని వారికి కూడా వివాహాలయ్యాయని తెలిపారు. ఆ తర్వాత వ్యాపారంలో ప్రవేశించానని వ్యాపారంలో పట్టిందల్లా బంగారం అయిందని అన్నారు .తన తండ్రి 18 సంవత్సరాలు సమితి ప్రెసిడెంట్ గా పని చేశారని, తనకు జిల్లా పరిషత్ చైర్మన్ గా అవకాశం కలిగిందని చెప్పారు. 2014, 2019 లలో జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహం వల్ల ఎమ్మెల్యే అయ్యానని, ఆయన దయతో మంత్రి కూడా అయ్యానని పేర్కొన్నారు.

**చిన్ననాటి మిత్రులను కలవడం సంతోషంగా ఉంది .**

తనతో పదవ తరగతి చదువుకున్న చాలామందిని 44 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని మంత్రి గోవర్ధన్ రెడ్డి అన్నారు. అందర్నీ చూస్తుంటే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని పేర్కొన్నారు. కొంతమంది తరచుగా, మరి కొంతమంది అప్పుడప్పుడు తన కలుస్తూనే ఉన్నారని, అందర్నీ ఒకేసారి కలుసుకోవడం మరపురాని విషయమన్నారు. ప్రతి ఏటా కానీ, కనీసం రెండు సంవత్సరాలకు ఒకసారి అయినా పూర్వ విద్యార్థుల అందరం ఇలా కలుసుకోవాలని చెప్పారు. బాధైనా సంతోషమైన భగవంతుడు తర్వాత చెప్పుకునేది స్నేహితుడితోనేనని అన్నారు. తమకు చదువు చెప్పి ఈ స్థితికి రావడానికి కారణమైన ఉపాధ్యాయులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాను అన్నారు

**ఉన్నత పదవులు అధిరోహించాలి.**

మంత్రి బ్యాచ్మేట్ లు, గురువులు మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డి తన తండ్రిని మించిన తనయుడు అయ్యారని , తమ మిత్రుడు మంత్రి గా కీలక పదవిలోవుండటం సంతోషంగా ఉందని జీవితంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.తన బ్యాచ్ మేట్లను, గురువులను మంత్రి దుశ్యాలువా మెమెంటో తో సత్కరించారు. మంత్రి స్థానానికి ఎదిగిన మంత్రి గోవర్ధన్ రెడ్డిని బ్యాచ్ మెట్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురువులు సుబ్బరామిరెడ్డి జోసఫ్ బ్యాచ్ మేట్స్ కామేష్, సూరి, రాంప్రసాద్, సుజానమ్మ ,పలువురు ఉన్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కు వచ్చిన బ్యాచ్ మేట్లు అందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# రైతులకు సమృద్ధిగా సాగునీరందించాలన్నదే లక్ష్యం, సంకల్పం

చేయించగా రైతులభాగస్వామ్యంగా మరో 5లక్షల రూపాయలు సమకూర్చగా మొత్తం 15లక్షల రూపాయలతో ఈపథకాన్ని పునరుద్ధరించారు. ఆదివారం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కనుపూరుపల్లి వద్ద , ఆత్మకూరు సమీపంలో ఈపథకంను పరిశీలించిన అనంతరం స్విచ్ఆన్‌చేసి నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా ఉన్న విషయాన్ని తన దృష్టికి తేవడంతో వెంటనే స్పందించి సమిష్టికృషితో పునరుద్ధరించామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రైతులందరికీ సమృద్ధిగా సాగునీరందించాలన్న లక్ష్యంగా తాను ప్రత్యేక దృష్టి సారించానని, ఈదపా వర్షాభావంతో సోమశిల ప్రాజెక్టులో నీరు నిల్వ స్వల్పంగా ఉన్నందున తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి అన్నమయ్య ప్రాజెక్టునుండి 2టిఎంసిలనీటిని విడుదల చేసేలా హామీ ఇచ్చారని, అదృష్టంకొద్దీ ఇటీవల తుపాన్ ప్రభావంతో అధికంగా వర్షాలు కురిసి సోమశిల జలాశయంలో నీటినిల్వ 37టిఎంసిలకు చేరుకోవడంతోపాటు చెరువులకు కూడా సమృద్ధిగా నీరు చేరాయని, సోమశిల ప్రాజెక్టునుండి ఉత్తర,దక్షిణ కాలువలకు నీటిని విడుదల చేయనున్నామని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మర్రిపాడు మండలానికి సాగునీటి వసతిలేనందున ప్రత్యేక దృష్టి సారించి రానున్న ఎన్నికల మ్యానిఫెస్టోలో అంశాన్ని చేర్పించి నిర్ణీతగడువు నిర్ణయించి సోమశిల హైలెవల్‌కెనాల్ పనులు పూర్తిచేయిస్తానని, దాంతో నియోజకవర్గం లోని అన్ని మండలాల రైతులకు సమృద్ధిగా సాగునీరందగలవని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రావూరు వెంకటేశ్వర్లు, డియి లీలాకుమారి, ఏయిలు, ఆత్మకూరు మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పుచ్చలపల్లి రాధికారెడ్డి, ఎస్ఎఫ్ఎస్‌సిఎస్ మాజీ చైర్మెన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, అంద్రా సుబ్బారెడ్డి, రహీమ్, బట్టేపాడు సొసైటి అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు వాసిపల్లి లక్ష్మిరెడ్డి, కలామ్, తోడేటి మణి, అబ్దుల్లా, చిల్లకూరు వెంకటేశ్వర్లు, పలువురు రైతులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణపట్నం లో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం.



**ముత్తుకూరు డిసెంబర్ 10 ( మేజర్ న్యూస్)** కృష్ణపట్నం గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయం నందు ఆదివారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం కార్యక్రమాన్ని స్థానిక అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహించారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా భిక్ష దాతగా స్థానికులైన రాగాల శివకృష్ణ సహకారం అందించారు. సాయంత్రం వేళ ముందుగా అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామిని పల్లకిపై పెట్టుకుని ఊరేగింపుగా కలశాలతో పూజ మందిరం వద్దకు వచ్చారు. పడిపూజ మహోత్సవం మందిరాన్ని ప్రత్యేక పుష్పాలంకరణతో అదేవిధంగా విద్యుత్ దీపాలంకరణతో చేశారు. అయ్యప్ప భక్తులే కాకుండా ఇతర మాలాదరణ ధరించిన భక్తుల కూడా పడిపూజ మహోత్సవానికి హాజరై భక్తి శ్రద్దలతో పూజ చేయడం జరిగింది. గురు స్వాములు దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని జరిపించారు. స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పూజ మందిరం కళకళలాడింది. స్వామియే శరణం అయ్యప్ప స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప భక్తుల పాటల పాడి పడిపూజ మహోత్సవం చేశారు.విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది.

# కాలవలు పూడికతీత లేకపోవడమే రైతులకు నష్టం.



## రైతు సంఘం నాయకులు విమర్శ.

**ముత్తుకూరు, డిసెంబర్ 10 (మేజర్ న్యూస్)** ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్నటువంటి కాలువలు నందు పూడిక తీత లేకపోవడం వల్ల తుఫాన్ సమయంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని నష్ట పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆ సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడటం జరిగింది. రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందజేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో సరిగా పనులు చేయకపోవడం వల్ల కాలవలు అలాగే ఉండిపోయాయని దీని మూలంగానే రైతుల వరి పంటలు మునిగిపోయినట్లు రైతు సంఘం నాయకులు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఏడుకొండలు, శేషయ్య, వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు

# కార్తీక వనభోజనాలే ఆర్యవైశ్య ఐక్యతకు నిదర్శనం





ఆర్యవైశ్య జంటలు పాల్గొనడం జరిగిందన్నారు. అదేవిధంగా 25 జంటలకు షష్టిపూర్తి మహోత్సవాన్ని నిర్వహించామని తెలియజేశారు, పదివేల మందికి వన భోజనాలను ఏర్పాటు చేశామని, ముఖ్యంగా ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయని ఆయన చెప్పారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఆర్యవైశ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పేర్ల సీతారామా రావు, మాజీ అధ్యక్షులు కోట సూర్యనారాయణ, బైసాని జ్యోతి ప్రసాద్, శ్రీరామ్ సురేష్, రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కనమర్లపూడి సురేష్, మహిళా విభాగం, యువజన విభాగం, వాసవి సేవాదళ్ పాల్గొనడం జరిగిందన్నారు.

# రూ.100 కోట్లు మింగేశారు.

# కానీ మరమ్మతులకు దిక్కు లేదు



పోయింది. 40.2 కిలోమీటరు వద్ద కూడా సైడ్ వాల్ పడిపోయినా ఎవరూ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు.అక్కడ కూడా 300 ఎకరాలకు సంబంధించిన రైతులు కూడా సాగుపై అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.ఇప్పటి వరకు వ్యవసాయానికి అవసరమైన త్రీఫేజ్ కరెంట్ సరఫరా ఇవ్వకపోతే అధికారులు, మంత్రి కాకాణి ఏం చేస్తున్నారు. వారం రోజులుగా పల్లెల్లో తాగునీటి సరఫరా లేక రూ.20 పెట్టి క్యాన్లు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి.గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో టిట్లీ తుఫాను శ్రీకాకుళం జిల్లాను అతలాకుతలం చేస్తే సామాన్య పరిస్థితులు నెలకొనే వరకు సీఎంతో పాటు మంత్రులందరం అక్కడే ఉండి సహాయ చర్యలను పర్యవేక్షించాం.24 గంటల్లోనే జనరేటర్ల ద్వారా తాగునీటి సరఫరా పథకాలను పనిచేయించాం. ఇప్పుడు నెల్లూరులో వారం గడుస్తున్నా దిక్కు లేదు .కనుపూరు కాలువ కింద పంటకు నీళ్లు ఇచ్చినప్పటికీ నిర్వహణ సరిగా లేక రైతులు ఇబ్బంది పడాల్సివస్తోంది.తట్ట మట్టి ఎత్తకుండానే ఇరిగేషన్ పనుల పేరుతో సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.100 కోట్లు ఎత్తేశారు. కానీ కనుపూరు కాలువ మరమ్మతులకు దిక్కు లేదు

## మిచ్చాంగ్ తుఫాన్ బాధితులకు అండగా జనసేన నాయకులు సిద్దు.



**కావలి మేజర్ న్యూస్:** ఇటీవల కావలి పట్టణంలో తుఫాన్ ప్రభావం వలన గిరిజనులకు మరియు బోగోలు మండలం కావలి రూరల్ మండలం కావలి పట్టణంలో తుఫాను బాధితులకు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జనసేన నాయకులు సిద్దు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రవీణ్ ,సాయి, ఈశ్వర్ ,శశి ,సురేష్ మరియు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకి ప్రభుత్వ సాయం

### - అందించిన నాయకులు



**గూడూరు, మేజర్న్యూస్** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వ సాయాన్ని పంపిణీ చేశారు. ఆదివారం చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామ పంచాయతీలో నష్టపోయిన కుటుంబాలకు 25 కెజిల బియ్యం,1కెజి ఉల్లిపాయలు,1కెజి కందిపప్పు ను ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల జెడ్పీటిసి మన్నెం శీనయ్య, వైసీపీ సీనియర్ నాయకులు మారంరెడ్డి అమర్నాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ విఆర్ఓ శ్యామ్ బాబు దువ్వూరు కిరణ్కుమార్రెడ్డి గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. గ్రామ వైసీపీ నాయకులు మారంరెడ్డి అమర్నాథ్ రెడ్డి దాతృత్వంతో తీవ్రంగా నష్టపోయిన 14 కుటుంబాలకు నగదు పంపిణీ చేయడం జరిగింది.

## నిత్యం సరుకులు పంపిణీ.



**విడవలూరు మేజర్ న్యూస్.** తుఫాను ప్రభావిత ప్రాంతమైన మండలంలోని ఊటుకూరు గ్రామ గిరిజనులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా విఆర్ఓ భాస్కర్ మాట్లాడుతూ ఓటుకూరు పంచాయతీ పరిధిలో దాదాపు 580 కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన బియ్యం కందిపప్పు ఎర్రగడ్డలు నూనె ఉల్లగడ్డలను అందజేశామన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు రామిరెడ్డి విజయభాను రెడ్డి బెజవాడ వంశీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ కేంద్రంకి నిత్యావసర వస్తువుల వితరణ.




**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం నాగులవరం గ్రామ వాసి కాంద్ర గంగినాయుడు కుమారుడు కాంద్ర సతీష్ ముంగమూరు లోని ఆదరణ కేంద్రం కి, రూ" 15 వేల రూపాయల విలువ చేసే నిత్యావసర వస్తువులు వితరణ గా ఇచ్చారు. గత 2సం 9నెలల కాలంగా ఇచ్చిన హామీ ప్రకారం క్రమం తప్పకుండా అందజేస్తున్నారు. ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె సింహాద్రి రావు మాట్లాడుతూ సతీష్ గారు అందిస్తున్న సహాయం ప్రశంసనీయమని, సతీష్ గారు ప్రతినెలా 1వ తేది మేము అడుగకుండానే సహాయం చేసే వ్యక్తి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు, సతీష్ నాయుడు గారు దేవుడి లాగా వచ్చి ఆదరణ కేంద్రంలో మంచినీటినకోసం బోర్ వెల్ కూడ వేయించి అనాథ లకు మంచినీటి సదుపాయం కల్పించి ఆదుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంద్రసతీష్ నాయుడు యవనేస్తం సభ్యులు మరియ ఆదరణ కేంద్ర డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పాదయాత్ర కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే రామిరెడ్డి.





**కావలి మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా ఎమ్మెల్సీ ఇందుకురి రఘురాజు చేపట్టిన జయహో జగన్ తిరుపతి యాత్ర 820 కిలోమీటర్ల, కిలోమీటర్లు 43 రోజుల పాదయాత్రతో ఆదివారం ఉదయం కావలికి రావడం జరిగింది. స్థానిక జెండా చెట్టు దగ్గర మూడో వార్డు వైసిపి ఇన్చార్జి మండల కృష్ణారావు వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు వారికి స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ రఘురాజుకు ముస్లిం పెద్దలు దువా నిర్వహించారు. అనంతరం పట్టణంలో పాదయాత్రగా బయలుదేరి ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారికి స్వాగతం పలికి సేవతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఉన్న అభిమానంతో సోదరుడు ఎమ్మెల్సీ రఘురాజు చలో తిరుపతి అనే కార్యక్రమాన్ని ప్రారంభించారని, రెండోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని విజయనగరం నుండి తిరుమలకు పాదయాత్ర చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ పాదయాత్ర తిరుమల వరకు ఇంతవరకు ఏ ఆటంకం లేకుండా క్షేమంగా తీసుకువచ్చారని ఇక్కడి నుంచి మరల తిరుమల కి బయలుదేరుతుండగా క్షేమంగా యాత్ర పూర్తవ్వాలని మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల బాగు కోసం నిరంతరం ఆలోచించే గొప్ప వ్యక్తి జగన్..... నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



**డక్కిలి మేజర్ న్యూస్:** మిచాంగ్ తుఫాన్ తో నష్టపోయిన రైతులు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అందించారు మండలంలోని నరస నాయుడు పల్లి గ్రామంలో వెంకటగిరి నియోజవర్గ ఇన్చార్జి నేదురుమల్లి. రామ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని వారి కోసమే ప్రతిక్షణం ఆలోచిస్తారని ప్రజలే తన సర్వస్వమని భావించే గొప్ప వ్యక్తి నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గతంలో ఎప్పుడు కూడా తుఫాన్ ప్రభావానికి తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు, రైతులకు వెంటనే సహాయం చేయడం ఇదే మొదటిసారి అన్నారు, గతంలో తుఫాన్ ప్రభావితి ప్రాంతాలను పరిశీలించి కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రభుత్వ సహాయం చేసేదని జగన్మోహన్ రెడ్డి తన ప్రజలు సమస్యల్లో ఉన్నారని తక్షణం వారిని ఆదుకోవాలన్న ఆలోచనతో నగదు, నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో అధికారులు, వాలంటీర్లు, నాయకులు అంతా సమిష్టిగా పనిచేశారని వారికి పేరుపేరునా అభినందనలు ధన్యవాదాలు అన్నారు నేదురుమల్లి, ప్రజలకు భూమిపై శాశ్వత హక్కులు కల్పించడానికే భూ సర్వే భూహక్కులు కల్పిస్తున్నామన్నారు. నరసనాయుడు పల్లి కొత్తచెరువు తెగిపోయినందువలన ముంపు రైతులకు మాత్రమే నగదు పంపిణీ చేశారని గ్రామంలో మాల మాదిగల ఏ ఒక్కరికి సహాయం చేయలేదని ఈ కార్యక్రమం సందర్భంగా కొంత ఆవేదన చెందారు. గ్రామ రెవెన్యూ అధికారి వీఆర్వో నాగేంద్రను వివరణ కోరగా ప్రస్తుతం చెరువు ముంపు రైతులుకు మాత్రమే నగదును అందించమని అర్హులైన రైతులు ఎవరైనా ఉంటే వారి వివరాలను ఇవ్వాలన్నారు, గ్రామంలో ప్రతి ఒక్కరికి నిత్యవసర సరుకులను అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహిసిల్దార్ రమేష్ బాబు, గ్రామ సర్పంచ్ వేమక్క, ఎంపీపీ గోను రాజశేఖర్, వైకాపా మండల జెఏసి కన్వీనర్ చింతల శ్రీనివాసులురెడ్డి, పాదిలేటి దశరథ రామిరెడ్డి, మాజీ ఎంపీపీ వెలికింటి చెంచయ్య, దువ్వూరు రవీంద్రారెడ్డి, కోళపూడి వేణుగోపాల్, ఎమ్మెల్ నారాయణరెడ్డి, వేపమాను శ్రీరాములు జెరాక్స్ రమణయ్య మరియు ఇరిగేషన్ డి ఈ, ఏఈ, మండల వ్యవసాయ అధికారి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనాధ శరణాలయంలో అన్నదానం

**గూడూరు రూరల్, మేజర్న్యూస్** గూడూరు రెండవ పట్టణ పరిధిలో ఉన్న అడవయ్యకాలనీలోని గాడ్ గ్రేస్ సొసైటీ నడుపుతున్న అనాధ శరణాలయం శ్రీకృష్ణ సేవా సమితి ఆద్దర్యంలో అన్నదానం నిర్వహించారు. నిర్భాగ్యులైన వయోవృద్దులు,పిల్లలకు శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మరియు విజయవాడ రైల్వే డివిజన్ డి ఆర్ యు సి సి మెంబర్ రొటేరియన్ డాక్టర్ శ్యామసుందరరావు ( మయూరి శ్యామ్ యాదవ్) మాతృమూర్తి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బ్యూరో ఆఫ్ సోషల్ సర్వీస్ స్వచ్ఛంధ సేవాసంస్థ అద్యక్షుల ఆధ్వర్యంలో అందజేసారు. ఈ కార్యక్రమంలో దాత మయూరి శ్యామ్ యాదవ్, కూరపాటి రవీంద్ర బాబు, ఆశ్రమనిర్వాహకులు భాషాజాన్ పాల్ పాల్గొన్నారు.

## జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలి

### -వైఎస్ఆర్ ఆశీర్వదించాలి

### -ఇడుపులపాయలో ఆత్మకూరునేతలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంక్షేమముఖ్య మంత్రిగా పేరుగాంచిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని దివంగత సిఎం వైఎస్‌రాజశేఖర్‌రెడ్డిని ఆత్మకూరు వైసిపి నేతలు ప్రార్థించారు. ఆత్మకూరుకు చెందిన వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు ఆదివారం కడపజిల్లాలోని ఇడుపులపాయకు వెళ్ళి అక్కడ వైఎస్ఆర్ విగ్రహానికి, సమాధికి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో దివంగత రాజశేఖర్‌రెడ్డి అనూహ్యంగా అన్నివర్గాలను ఆదుకునేలా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి అందరి మదిలో చిరస్మరణీయుడుగా నిలిచారని, తండ్రిబాటలో కొనసాగుతున్న జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా తండ్రికన్నా అధికంగా సంక్షేమ, ఆర్థికవెసులుబాటు కల్పించే పథకాలు అమలుచేస్తున్నారని, ఆయనే మళ్ళీ ముఖ్యమంత్రి అయితే అన్నివర్గాల ప్రజలకు మరింతగా సేవలందించి ప్రయోజనం చేకూర్చగలరని వారు పేర్కొంటూ జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యేలా రాజశేఖర్‌రెడ్డి పైనుండి ఆశీర్వదించాలని వారు ప్రార్థించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్, కౌన్సిలర్లు సయ్యద్ నౌషాద్‌బేగమ్, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, కొవ్వోలు రమాదేవి, గంధళ్ళ వేణు, దగ్గుమాటి శివకోటారెడ్డి, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్‌బాషా,కొవ్వోలు చిన్నపురెడ్డి, తుమ్మల గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల జలాలను నాన్‌డెల్టాప్రాంతానికి అందించి రైతులను ఆదుకోవాలి

### -సిపిఎం రైతుసంఘాల నేతలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**సోమశిల జలాశయం నుండి సాగునీటిని నాన్‌డెల్లా ప్రాంత రైతులకు అందించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, వ్యవసాయకార్మికసంఘం నాయకులు డిమాండ్ చేశారు. వారు ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నవంబరులో జరిగిన ఐఏబి సమావేశంలో సోమశిల జలాశయంలో నీరు స్వల్పంగా ఉన్నందున డెల్లాప్రాంతానికే నీటిని విడుదలచేసేలా నిర్ణయించారని, కాగా ఇటీవల తుఫాన్ ప్రభావంతో భారీవర్షాలు కురిసి సోమశిల జలాశయానికి 36టిఎంసిల నీరు నిల్వ ఉందన్నారు. ప్రాజెక్టు పరిధిలోని చెరువుల్లో మరో 8టిఎంసిల నీరు నల్వ అయిందని, మొత్తం 49టిఎంసిల నీటి లభ్యత ఉన్నందున ఉత్తర,దక్షిణ కాలువలద్వారా నాన్‌డెల్టా ప్రాంత రైతులకు నీటిని అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. డెడ్‌స్టోరేజి మినహా మిగతా నీటిని ఉత్తర,దక్షిణ కాలువలకు, కనుపూరు కాలువకు, సాగునీటిని విడుదల చేసి రైతులు పంట పండించుకునే అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈసమావేశంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు పి.శ్రీరాములు, జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య, వ్యవసాయకార్మికసంఘ జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య, సిపిఎం జిల్లాకార్యదర్శివర్గసభ్యులు, నెల్లూరు నగర మాజీ ఉపమేయర్ మాదాల వెంకటేశ్వర్లు, అనంతసాగరం మండల సిపిఎం కార్యదర్శి అన్వర్‌బాషా, ఆత్మకూరు పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, మర్రిపాడుమండల సిపిఎం కార్యదర్శి రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గసమగ్రాభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధతో కృషి -ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ఆత్మకూరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నానని స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఆత్మకూరు డెవలప్‌మెంట్‌ఫోరమ్ ఏర్పాటుచేసి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిలర్ పుచ్చలపల్లి రాధికారెడ్డి నివాసంలో ఆత్మీయసమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే మేకపాటి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏడిఎఫ్ ఏడాదిపూర్తిసందర్భంగా కేక్‌కట్‌చేసి అందరూ ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ తమ జన్మస్థలానికి సేవచేయాలన్న ఆకాంక్ష ఉన్న ఇతర ప్రాంతాల్లో ఉన్నవారిని భాగస్వామ్యులను చేస్తూ ప్రభుత్వంచేసే అభివృద్ధితోపాలటు ప్రవేటు భాగస్వామ్యంతో నియో.కవర్గ సమగ్రాభివృద్ధి సాధించాలన్న తపనతో ఏడిఎఫ్ ఏర్పాటుచేశామన్నారు. పార్టీలు,రాజకీయాలకతీతంగా ఈ ఫోరమ్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. రైతులు సుభిక్షంగా ఉండాలన్నదే లక్ష్యమని, అందుకుగాను సోమశిల జలాశయంనుండి ఉత్తర,దక్షిణ కాలువలకు నీటి విడుదలకు శ్రీకారం చుట్టనున్నామని ఆయన తెలిపారు. సోమశిల జలాశయంలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు నీటిపొదుపు పాటించాలని, వృధా చేయరాదని, నీటి అందుబాటునుబట్టి తగు పంటలను సాగుచేసుకోవాలని విక్రమ్‌రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, కౌన్సిలర్ పుచ్చలపల్లి రాధికారెడ్డి-వైసిపినేత పుచ్చలపల్లి రవీంద్రారెడ్డి దంపతులు, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, అంద్రా సుబ్బారెడ్డి, వాసిపల్లి లక్ష్మిరెడ్డి, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, రహీమ్, కలామ్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు చట్టాలపట్ల అవగాహన ప్రయోజనకరం -న్యాయమూర్తి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** కార్మికులు చట్టాలపట్ల అవగాహన పొందడం ఆవశ్యకం, ప్రసయోజనకరమని ఆత్మకూరు సీనియర్‌సివిల్‌జడ్జి, మండల న్యాయసేవాఅధికారసంఘం చైర్మెన్ బి.రాజేష్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్టీసీడిపో గ్యారేజి ఆవరణలో మండల న్యాయసేవాఅధికారసంఘం ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞానసదస్సు నిర్వహించగా రాజేష్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. సమాజంలోని అన్ని వర్గాలకు అవసరమైన చట్టాలున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్మికచట్టాలు, ఉపాధి,హక్కులపరిరక్షణా చట్టాలు తదితరాల గురించి ఆయన వివరించిన అవగాహన కల్పించారు. చట్టాలపట్ల అవగాహన కలిగి ఉంటే అవసరమైన సమాయాల్లో సత్వర న్యాయం పొందగలరని రాజేష్ వెల్లడించారు. అందుకే తాము మండల న్యాయసేవా అధికారసంఘం ఆధ్వర్యంలో అన్నివర్గాలకు అవగాహన కల్పించేలా తరచూ ముమ్మరంగా న్యాయవిజ్ఞానసదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. కార్మికులు చట్టాలపట్ల అవగాహన కల్పించుకుంటే తమతోపాటు తమ కుటుంబసభ్యులకు కూడా సత్వరన్యాయం పొందే అవకాశం ఉంటుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. చట్టాలపట్ల అన్నివర్గాలవారు అవగాహన పొంది చైతన్యవంతులు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో స్థానిక ఆర్టీసీ డిపో ట్రాఫిక్ సిఐ సి.కల్పనారెడ్డి, సీనియర్ న్యాయవాది ఎల్.వి.రమణయ్య, గ్యారేజి ఇన్‌చార్జ్ శ్రీనివాసులు,కార్మికులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో ఇటీవల వివాహం జరిగిన అల్లారెడ్డి అఖిల్‌స్పందన దంపతులను ఆదివారం స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆశీర్వదించారు. అల్లారెడ్డి శ్రీధర్‌రెడ్డి కుమారుడు అఖిల్‌రెడ్డి వివాహం ఇటీవల జరిగింది. ఆదివారం ఆయన స్వగృహానికి విచ్చేసిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి వధూవరులు అఖిల్‌రెడ్డి,స్పందనలను ఆశీర్వదించి వారి తల్లిదండ్రులకు శుభాకాంఓలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, వాసిపల్లి లక్ష్మిరెడ్డి, రహీమ్, కలామ్, తదితరులు పాల్గొన్నారు.

## పమిడిపాడు గిరిజనులకు గూడు లభించేనా..

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం పమిడిపాడు వద్ద తాటాకు గుడిసెల నివాసాలకే పరిమితమైన గిరిజనులు(యానాదులు) రెంటికీచెడ్డరేవళ్లుగా మారామని తీవ్ర ఆవేదనతో చెబుతున్నారు. ఆ గిరిజనుల గుడిసెలవద్ద మేజర్‌న్యూస్ ప్రతినిధి పరిశీలించి అక్కడి మహిళలను పలకరిస్తే వారి గోడు అత్యంత దయనీయంగా ఉంది. అనాదిగా పమిడిపాడు గ్రామం వెలుపల ఆత్మకూరు-వింజమూరు మార్గంలో రోడ్డు అంచున ఎగుడుదిగుడు వంకలప్రక్కన తాటాకు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తూ కూలీనాలీపనులతో జీవనం సాగిస్తుండేవారు. వారంతా తాటాకుగుడిసెల వాసాలకే పరిమితమా అని పదేపదే మేజర్‌న్యూస్ ప్రచురించి అధికారుల దృష్టికి తెచ్చిన విషయం పాఠకులకు విధితమే. అయితే వారు నివాసాలుండే ప్రాంతం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోనిదని, అక్కడ పేదలకు గృహనిర్మాణాలకు లేఅవుట్ల ఏర్పాటు చేశారు. ఏడాదిక్రితం ఆ గిరిజనులకు కూడా స్థలాలు ఇస్తామని, ఇళ్ళు నిర్మిస్తామని, అందరికీ ఒకే చోట స్థలాలు కేటాయిస్తామని చెప్పి ఆగుడిసెలను తరలించాలని అధికారులు సూచించారు. తామంతా ఒక అంచున గుడిసెలు ఏర్పాటు చేసుకొని నివాసాలుంటున్నామని, తమకు లేఅవుట్‌లో ఒక్కచోట కాకుండా అక్కడక్కడా స్థలాలు ఇచ్చారని, ఇళ్ళు తమనే నిర్మించుకోమంటూ మంజూరు చేశారని, తాము



నిరుపేదలమైనందున ముందుగా వ్యయం చేసే పరిస్థితి లేక మౌనందాల్చామని పేర్కొన్నారు. అయితే తాము ప్రస్థుతం గుడిసెలు వేసుకున్న చోట ప్రక్కన గతంలో వర్మికంపోస్ట్‌యార్డ్ నిర్మించి నిరుపయోగంగా ఉండగా దాన్ని ప్రారంభించాలని, గుడిసెలను తొలగించాలంటూ ఎవరో అధికారులు వచ్చి హుకుం జారీచేసి వెళ్ళారని వివరించారు. ఇప్పట్లో తాము ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ళు నిర్మించుకోలేక, ప్రస్థుతం ఉన్న గుడిసెల్లో కూడా ఉండే పరిస్థితి లేక దిగాలు చెంది ఉన్నామని వారు తమ హృదయవిదారకమైన తమ గోడును వెళ్ళబుచ్చారు. అధికారులు వారి పరిస్థితిని గమనించి ఏదేని ప్రతామ్నాయం చూపుతారేమో చూడాల్సి ఉంది.

## డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సిఈఓ గా జెసి డికే బాలాజీ బదిలీ

### ఇంఛార్జి జెసి గా డిఆర్ఓ పెంచల కిషోర్



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టరు డికే బాలాజీ ఆదివారం జాయింట్ కలెక్టర్ బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సిఈఓ గా తిరుపతి జెసి డికే బాలాజీ బదిలీ అయిన నేపథ్యంలో వారు నేటి ఆదివారం జెసి బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు. తదుపరి రెగ్యులర్ జెసి నియమించబడే వరకు డిఆర్ఓ పెంచల కిషోర్ ఇంఛార్జి జెసి గా కొనసాగనున్నారు.

## గిరిజనులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎంపిపి కురుగొండ్ల . ధనలక్ష్మి

### 350 కుటుంబాలకు 25 కేజీల బియ్యం కేజీ కందిపప్పు. కేజీ వంటనూనె చొప్పున పంపిణీ



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేట మండలం పుదూరు పంచాయతీ పరిధిలోని కుప్పర గుంట గిరిజన కాలనీలో వరద బాధితులకు ఆదివారం నాయుడుపేట ఎంపిపి కురుగొండ్ల. ధనలక్ష్మి స్థానిక వైసిపి నాయకులతో కలసి ప్రభుత్వం అందించిన వరద సహాయాన్ని అందజేశారు.సర్పంచ్ సుమతి ఆధ్వర్యంలో వరద బాధితులకు కిలో కందిపప్పు . కేజీ వంటనూనె. 25 కేజీల బియ్యం . చొప్పున 350 కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మాట్లాడుతూ వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు.పేదల సంక్షేమం,అభివృద్ధి కోసం సిఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిల్లాసి మణి, వి ఆర్ ఓ మనోజ్, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ తో కోటం రెడ్డి గిరిదర్ రెడ్డి భేటీ.....



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....**తుని నియోజకవర్గం యువ గళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులను నారా లోకేష్ కు వివరించారు. ఇటీవల నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పార్టీలో చేరికలపై నారా లోకేష్ ప్రత్యేకంగా ప్రస్తావించి,గిరిధర్ రెడ్డిని అభినందిచారు.

# గురుకుల పాఠశాలలో పాము కలకలం తృటిలో తప్పిన పెను ప్రమాదం

### పసి పిల్లల ప్రాణాలతో ఆటలాడుతున్న ప్రిన్సిపాల్ రూత్ రమోల

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేట మండలంలోని పుదూరు బాలికల గురుకుల పాఠశాలలో శనివారం సాయంత్రం పాము కలకలం రేపింది ప్రిన్సిపల్ రూత్ రమోల విచక్షణ రాహిత్యపు విధానాలతో పసిపిల్లల ప్రాణాలతో ఆట్లాడుకుంటుంది నిండా 12 సంవత్సరాల కూడా నిండని పసి పిల్లలతో ఆ పాఠశాలలో పనులు చేయిస్తూ వాళ్లని ప్రమాదాల గురిచేస్తుంది. ఏమాత్రం నియమాలు పాటించకుండా ఇది నా స్కూలు నేను నియంతని విధానాలు నేనెవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు అన్నట్లుగా కనిపిస్తుంది విధానం. అక్కడ చదువుతున్న పిల్లలను ఏ దిక్కు లేకుండా ఆమె దయా దాక్షణాల కోసం వచ్చిన అనాధల్లా ఆ పిల్లల పేరెంట్స్ ని దొంగల్లా విలువ లేకుండా ప్రవర్తిస్తుందని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు చదువు క్రమశిక్షణ వస్తాయి అని ఇక్కడ చేర్పించామే తప్ప తిండి పెట్టుకోలేక కాదని కానీ ఆమె విధానం ప్రవర్తిస్తున్న తీరు చూస్తుంటే తిండి కోసం గతిలేక ఇక్కడ చేర్పించామన్న ఆలోచనలో ఉందని ఇది సరైన విధానం కాదని ఈమధ్య నాలుగు రోజులపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఊర్లకు ఊర్లో కొట్టుకుపోతుంటే పిల్లల ఎలా ఉన్నారో అన్న బెంగ తల్లిదండ్రులకు కలుగదా ఈ క్రమంలో తమ పిల్లలు ఎలా ఉన్నారు అన్న ఆలోచనతో స్కూలు దగ్గరకు వస్తే కనీసం వారి ఆవేదన ఆమెకు చెప్పుకునే అవకాశం కూడా ఇవ్వటం లేదని పిల్లల తల్లిదండ్రులు కన్నీరు పెట్టుకుంటున్నారు గేటు ముందుకొస్తే విచక్షణారహితంగా అక్కడ పనిచేస్తున్న వాచ్మెన్ల తో విలువ లేకుండా మాట్లాడిస్తూ తరిమికొట్టిస్తుందని మా పిల్లలను ఇక్కడ చేర్పించనంతమాత్రాన వదిలేసుకున్నట్లా అని వాళ్లు ప్రశ్నిస్తున్నారు ఎంతటి విపత్తు వచ్చిన పిల్లల గురించి పట్టించుకోకుండా ఇంట్లోనే కూర్చోవాలా అన్నది వారి ప్రశ్న. ఇంతటి భారీ వర్షం తర్వాత ఇలాంటి వరదలు చూశాక తమ పిల్లలపై భయాందోళన కలుగవ అని ఎక్కడో మారుమూల ప్రాంతాలనుంచి సైతం దారులు ఉన్నా లేకున్నా పిల్లలపై బాధతో ఇక్కడికొస్తే కనీసం కలవనివ్వకపోవడం దారుణమని పిల్లల చదువు కోసం ఇక్కడ చేర్పిస్తే ఇంతటి శిక్ష విధించడం తగదని వాళ్ళ ఆవేదనను వెళ్లగక్కారు. ఈ స్కూల్లో పనిచేస్తున్న టీచర్లకు సంబంధించిన వాళ్ళు ఇక్కడ కాపలా కాస్తున్న వాచ్మెన్లకు సంబంధించిన వాళ్లయితే ఎప్పుడు కావాల్సి ఉంటే అప్పుడు వెళ్లి రావచ్చు కానీ మిగతా పిల్లలు తల్లిదండ్రులకు మాత్రం పర్మిషన్లు ఉండవు.గురుకుల పాఠశాల అంటే తల్లిదండ్రుల కంటే ఎక్కువ ప్రేమను పంచుతూ విలువలు విధానాలు నేర్పిస్తూ ఒక క్రమ పద్ధతిలో పిల్లలను తీర్చిదిద్దుతారనే ఉద్దేశంతో చేర్పించామే తప్ప ఇంతటి నిర్లక్ష్యపు వ్యవహారాలు ఉంటాయన్న ఆలోచన ఉంటే కనీసం ఈ గురుకుల పాఠశాల వైపు చూసే వాళ్ళం కాదని ఆమె ప్రవర్తన చూస్తుంటే మా పిల్లలను మేమే ఇక్కడి నుంచి తీసుకెళ్ళి పోవాలన్న ఆలోచనతో ఇంతటి కర్కశంగా ప్రవర్తిస్తున్నారు అనిపిస్తుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ప్రిన్సిపల్ రూత్ రమోల విధానం ఆ మాట్లాడే తీరు చూస్తుంటే అందులో వాస్తవం లేకపోలేదని పొమ్మనకుండ పొగబెట్టినట్టుగా ఇలా కఠిన విధానాలు అమలు చేసి పిల్లలను తరిమేస్తే కాళీ అని సీట్లు అమ్మేసుకోవచ్చు అన్న ఆలోచన కూడా ఆమెకు ఉన్నట్లు ఉందని మరికొందరు అంటున్నారు.

పిల్లల విషయంలో ప్రవర్తిస్తున్న తీరు అలాగే ఉంది గత రెండు మూడు మాసాల ముందు స్కూల్లోని కొంతమంది పిల్లలకు ఎలర్జీ వచ్చి చేతులపై బబ్బులు రేగి కనీసం పెన్న పట్టుకోలేని స్థితిలో ఉన్నా కూడా తల్లిదండ్రులకు ఏమాత్రం సమాచారం ఇవ్వలేదంటే ఆమె విధానాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు పిల్లలు ఎలాంటి స్థితిలో ఉన్నా ఆమెను అడగకుండా తల్లిదండ్రులకు స్త్రాచ్యుత్లు సైతం సమాచారం ఇవ్వకూడదు అన్నది అక్కడ ఆమె పెట్టిన రూలు. పిల్లలు ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న మాకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని తల్లిదండ్రులు ఎవరైనా ప్రశ్నిస్తే వాళ్ల క్లాస్ టీచర్ నాదాక తీసుకురాలేదని టీచర్లపై తోసేసి తెలివిగా తప్పించుకుంటుంది. ఇది ఎలా ఉంటే ఇంత వర్షాలు కురిసిన తర్వాత ఏ మాత్రం జాగ్రత్తలు పాటించకుండా శనివారం సాయంత్రం పిల్లలతో గడ్డి ఎక్కువ ఉన్నచోట పని చేయిస్తూ పిల్లలకు ప్రాణాపాయ స్థితికి తీసుకొచ్చిందని అక్కడున్న పాము వల్ల ఎవరి ప్రాణాలైనా పోయి ఉంటే ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకున్న పోయిన ప్రాణాలు తిరిగి వచ్చేవా అని వారు కన్నీటి పర్వతం అయ్యారు ఇలాంటి సావులు చావడానికి మా పిల్లల్ని ఇక్కడికి తీసుకువచ్చి చేర్పించిందని ఈమె వచ్చినప్పుడు బ్రాంచ్ ఇక్కడ విచిత్రమైన విధానాలు మొదలయ్యాయని ఇలాంటి బాధ్యత లేని ప్రధానోపాధ్యాయురాలని పిల్లల సంరక్షణకై ఎలా నియమిస్తారని దీనిపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి ఆమెపై చర్యలు తీసుకోవాలని పై అధికారులకు పత్రికా ముఖంగా తెలియజేయడని పై అధికారులు మా విజ్ఞప్తి మన్నించి ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు మా పేర్లు ఫోటోలు వేయొద్దని అలా వేస్తే మా పిల్లలపై ఇంకెన్ని ప్రతికార చర్యలకు పాల్పడుతుందో అని వాళ్ళు భయపడుతున్నారు.

# కార్తీక మాస వనభోజనాల మహోత్సవంలో మాజీ మంత్రి నారాయణ





### - కాప్స్ రాక్స్ బలిజ ఆధ్వర్యంలో అట్టహాసంగా కార్తీక మాస వనభోజనాలు

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు కస్తూరిభాకళాక్షేత్రంలో కాప్స్ రాక్స్ బలిజ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు అట్టహాసంగా ఏర్పాటు చేశారు. కాప్స్ రాక్స్ బలిజ వారి ఆహ్వానం మేరకు కార్తీకమాస వనభోజనాలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులకు పూర్ణకుంభం చేతపట్టి వేదమంత్రాలతో అర్చకులు ఘనస్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న నారాయణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కస్తూరిభాకళాక్షేత్ర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శివలింగానికి వారు భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేశారు. తదనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి కళాకారులను, చిన్నారులను వారు అభినందించారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్తీక మాస వనభోజనాల కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులను గజమాలతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. తదనంతరం అందరితో కలిసి వారు వనభోజనాలు చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ కాప్స్ రాక్స్ బలిజ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా కాప్స్ రాక్స్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవకార్యక్రమాలను ఆయన అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించి సేవ చేస్తున్న కాప్స రాక్స్ పౌండేషన్ మరింత ఉన్నత స్థితికి చేరాలన్నారు. ఇందుకు తమవంతు సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. నెల్లూరు నగర పరిధిలో 3 ఎకరాల 40 సెంట్లలో కాపుభవనానికి స్థలం కేటాయించడం టీడీపీ ప్రభుత్వహయాంలోనే జరిగిందన్నారు. అక్కడ కాపుభవనంతో పాటు నిరుపేదలకు వసతిభవనం కోసం డిజైన్ కూడా చేపట్టి ఫండ్స్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. రానున్న 2024లో ప్రజలందరి ఆశీస్సులతో తాము విజయం సాధించాక నెల్లూరులో మిగిలిన పనులన్నీ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ దఫా జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు , కాప్స్ రాక్స్ బలిజ నాయకులు పసుమర్తి కిషోర్, కోలపల్లి అశోక్ కుమార్, గునుకుల కిషోర్, దొరబాబు, చెక్క సాయి సునీల్, పోతురాజు అనిల్ పాల్గొన్నారు.

# దేశీయ తెల్ల రొయ్యతో అధిక లాభాలు.



విడవలూరు మేజర్ న్యూస్.సీబా ఆధ్వర్యంలో ప్రవేశపెడుతున్న దేశీయ తెల్ల రొయ్యలతో ఆక్వా రైతులకు అధిక లాభాలు సమకూరుతాయని మత్స్యశాఖ డిడిజి జెకె జాన అన్నారు. మండలంలోని ఊటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం మత్స్య సంపద జాగ్రుక్త అభియాన్ ఆధ్వర్యంలో రైతులకు తెల్ల రొయ్య సాగుపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రం ద్వారా తల్లి రోయని తీసుకొని హేచరీల ద్వారా నాణ్యమైన పిల్ల రొయ్యను సృష్టించి రైతులకు తక్కువ ధరలకు అందజేయడం జరుగుతుందన్నారు ఈ సాగు ఐదు నెలలు పూర్తిగా ఉన్నప్పటికీ 90 రోజులు వ్యవధిలోని 50 కౌంటర్ కు రావడం శుభ పరిణామం అన్నారు. గతంలో స్కాంపి వెనామి రొయ్యలు సాగులో జిల్లా ముందంజలో ఉండిందని ప్రస్తుతం రైతులు ఆసక్తి కనబరుస్తున్నారని ఇందులో భాగంగానే తెల్ల రొయ్య సాగుకు ప్రయోగాత్మకంగా విశేష ఆదరణ లభిస్తుంది అని తెలిపారుకు ఊటుకూరు గ్రామానికి చెందిన పొన్నాల కృష్ణారెడ్డి అనే రైతు సాగు ద్వారా అధిక లాభాలను గడిస్తున్నట్లు గుర్తు చేశారు ఈ సందర్భంగా ఆ రైతుకు సంబంధించిన సాగు పొలాలని సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ జేడి నాగేశ్వరరావు ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్ బాబు స్థానికులు రామిరెడ్డి విజయ భానురెడ్డి వంశీకృష్ణారెడ్డి రైతు కృష్ణారెడ్డిలో పాల్గొన్నారు

# ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు.




నెల్లూరు మేజర్ న్యూస్: నెల్లూరు నగరంలోని న్యాయమూర్తి సి యామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జ్ కే వాణి ఆధ్వర్యంలో ఈరోజు మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జ్ కే వాణి పిల్లలమర్దేశించిఅవినీతి నిర్మూలించాలంటే యువత నడుంబిగించాలి. ఆదివారం నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం లోని కనుపర్తి పాడు గ్రామం లోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజీ లో హక్కుల పై అవగాహనా సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవినీతి నిర్మూలించాలంటే యువత నడుంబిగించాలని పిలుపునిచ్చారు. యావత్ దేశానికీ బంగారు భవిష్యత్ నిర్దేశించేది ప్రజలే అని ఆమె తెలియజేశారు.ప్రపంచ మానవ హక్కుల సంఘం దేశ వ్యాప్తంగా ప్రజలకు హక్కుల పై అవగాహనా కల్పిస్తూ సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తదుపరి యాన్ టీ ర్యాగింగ్ యాక్ట్ గురించి బాల్య వివాహాలు హిందూ మ్యారేజ్ ఆక్ట్ గురించి వివరించారు అనంతరం ప్రపంచ మానవ హక్కుల సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ నిరక్ష్యరాసులకు అర్థమయ్యేలా ప్రపంచ మానవ హక్కుల సంఘం వారి హక్కుల కోసం పోరాటం చేస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ తమ హక్కుల సంరక్షణకు నిర్భయంగా నిలబడి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన గుర్తుచేశారు. వీటిని ఎదుర్కొని దేశ ప్రజలందరికి మానవ హక్కులు అందేలా చూసేందుకే ప్రపంచ మానవ హక్కుల సంఘం ఏర్పడిందన్నారు. మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా ఉండడానికి రక్షణ వలయం గా ప్రపంచ మానవహక్కులసంఘం నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ క్రిషయ్య సీఈఓ రాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో వరుస దొంగతనాలు...ప్రేక్షక పాత్రలో పోలీసులు



వెంకటగిరి మేజర్ న్యూస్ తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం లో ఇటీవల కాలం లో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. ఇటీవల టీటీడీ కల్యాణ మండపం సమీపంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు పశువులు మేపుతున్న మహిళ మెడలో సరుడు తెంపుకుని పారిపోయారు. ఇదిలా ఉంటె కొద్ది రోజులు క్రితమే కలివేలమ్మ దేవాలయంలో హుండీ పగలగొట్టి నగదు దోచుకెళ్లారు. జరిగిన వరుస దొంగతనాలు మరువక ముందే ఆదివారం రాత్రి పోలిశెట్టిగుంట (గుంటకట్ట) వద్ద ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగింది. ఆలయంలో హుండీకి వేసిన తాళాన్ని కోసి మరీ దొంగ చోరీకి పాల్పడ్డాడు. ఇదే ఆలయంలో ఇంతకుముందు కూడా దొంగతనం జరిగింది. ఈ సారి అమ్మవారి హుండీకి వేసిన తాళాన్ని కోసి మరీ నగదు దోచుకెళ్లిన తీరు చూస్తే పోలీసులు భద్రతా వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దేవుని హుండీలకే రక్షణ లేకుండా పోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించగా నిందితుడి అనవాళ్లు స్పష్టంగా రికార్డ్ అయ్యాయని, రికార్డయిన దృశ్యాల ఆధారంగా నిందితుడిని త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన సుంకర



వరికుంటపాడు మేజర్ న్యూస్:- తెలంగాణ రోడ్డు భవనాల, సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సచివాలయ భవనంలో ఆదివారం బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీప బంధువైనటువంటి వరికుంటపాడు మండలం మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి మంత్రి చాంబర్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి పూలమాల శాలువా బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటాద్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు ప్రతినిత్యం చేదోడు వాదోడుగా ఉంటూ పనిచేస్తున్నారని తెలిపారు ప్రజలు ఎప్పుడూ కూడా పనిచేసేటువంటి వారిని వదులుకోరని గుర్తు చేశారు . ఆయన వెంట వాళ వెంకటేశ్వరరావు, ఎర్రబల్లి విజయకుమార్, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎర్రబల్లి ఋషి, టీ.ధీరజ్ తదితరులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సన్మానించిన వారిలో ఉన్నారు

## బుచ్చి సీఐగా హైమారావు.



కోవూరు మేజర్ న్యూస్.బుచ్చిరెడ్డిపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్గా హైమారావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు గతంలో బుచ్చిరెడ్డిపాలెం సిఐగా పనిచేస్తున్న రామారావు గుండెపోటుతో మృతి చెందిన విషయం విధితమే ఆయన స్థానంలో హైమారావు బాధ్యతలు చేపట్టారు బుచ్చిరెడ్డిపాలెం సర్కిల్ పరిధిలో ఉన్న బుచ్చిరెడ్డిపాలెం విడవలూరు, కొడవలూరు మండలంలో శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తామని తెలిపారు. అనంతరం బుచ్చిరెడ్డిపాలెం ఎస్సై మహేంద్రా సిఐని కలిశారు

## తుఫాన్ బాధితులకు సామాగ్రి పంపిణి చేసిన రెడ్ క్రాస్.



కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలోస్థానిక కావేరికుంట గిరిజన కాలనీలో తుఫాన్ కారణంగా నష్టపోయిన 10 కుటుంబాలకు ఆదివారం కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తక్షణ సహాయసామాగ్రి పంపిణి చేసారు. రెడ్ క్రాస్ సెర్వ్ బృందం మరియు టీమ్ సేవియర్స్ గుడిసెలపై టార్పాలిన్ పట్టలు కప్పి, రిలీఫ్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, మిచౌంగ్ తుఫాన్ కారణంగా మునకకు గురై పునరావాస కేంద్రాలలో ఉన్న గిరిజన కుటుంబాల వారికి రెడ్ క్రాస్ రాష్ట్రశాఖ మరియు జిల్లా శాఖల సహకారంతో టార్పాలిన్ పట్టలు, హైజిన్ కిట్లను అందజేసినట్లు తెలిపారు. రాబోయే రెండు మూడు రోజులలో ఇతర గిరిజన కాలనీలకు కూడా సామాగ్రి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు గంధం ప్రశాంన్నాంజనేయులు, హరినారాపరెడ్డి, స్వర్ణలత, ప్రసాద్, టీమ్ సేవియర్స్ సభ్యులు ప్రణీత్, కీర్తి, సౌందర్య, వినీల్, రెడ్ క్రాస్ సామజిక అత్యవసర స్పందన వాలంటీర్స్ విభాగం సభ్యులు మధుసూర్య, సాయికుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు ఫలసరుకులు , కూరగాయలు పంపిణీ

వాకాడు మేజర్ న్యూస్ వాకాడు మండలం దుగరాజపట్నం గ్రామపంచాయతీ పులింజెరివారిపాలెం గ్రామంలో శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 40 కుటుంబాలకు ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ దంపతుల దాతృత్వంతో 45 వేల రూపాయల విలువచేసే ఫలసరుకులు,కూరగాయలు, బిస్కెట్లు, భోజనాలను దుగరాజపట్నం సర్పంచ్ మహేంద్ర, పౌల్ రాజు ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు, శ్రీరామసేన అధ్యక్షులు కొడవలూరు హరీష్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుగరాజపట్నం సర్పంచ్ మహేంద్ర మాట్లాడుతూ బాహ్య ప్రపంచంతో తుఫాను కారణంగా సంబంధ బాంధవ్యాలను కోల్పోయి అనేక రకాల ఇబ్బందులు పడుతున్న 40 కుటుంబాలకు పైగా ఫలసరుకులను, కూరగాయలను ,చిన్నారులకు బిస్కెట్లను అందించడం ముదావహమని, దాతలకు, ఎంతో శ్రమకోర్చి ఈ కార్యక్రమం నిర్వహించడానికి సహకరించిన శ్రీరామసేన సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో శ్రీరామసేన సభ్యులు పవన్, రాజేష్, వంశీ, మోహన్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మంత్రి కాకాణి సవాల్



..అన్నదాతలకు చంద్రబాబు

చేసిన మేలు ఏమిటో ప్రకటించాలి

.. వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబు మాటలను

ప్రజలు ఎలా మర్చిపోతారు

### .. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** మిచాంగ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలు పెద్ద ఎత్తున చేపడుతుంటే మరోవైపు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరారు. నెల్లూరు నగరంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబు నేడు రైతుల విషయంలో డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. తుపాను విషయంలో ప్రభుత్వం ఎక్కడ ఏవిధంగా విఫలమైందో చంద్రబాబు స్పష్టంగా చెప్పలేకపోయాడని చంద్రబాబు మైక్ తీసుకుని ప్రభుత్వంపై బురద చల్లేలా ఆరోపణలు చేస్తున్నారన్నారు. టిడిపి హయంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రైతులకు ఏం మేలు చేకూర్చారో చెప్పాలని ఆయన సవాలు చేశారు.తుపాను ప్రభావానికి గురైన తిరుపతి జిల్లాలోని స్వర్ణముఖి బ్యారేజ్, బాలిరెడ్డి గ్రామస్తులతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖాముఖి చర్చించారని బాపట్లలోనూ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి రైతులకు భరోసా ఇచ్చారన్నారు. రైతులు ప్రయోజనాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉంటుందని, ఆయన ప్రకటించారు రైతులను ఉదారంగా ఆదుకుంటామన్నారు.

# పేట పట్టణంలో మురికి నీరు కాలంలో కలవకుండా చర్యలు ఎమ్మెల్యే కిలివేటి





**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సూర్య మేజర్ న్యూస్.** సూళ్లూరుపేట పట్టణంలోని అనేక సమస్యలపై సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యని కలిసిన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నెర్రీ కాలువ రైతులు కలిసి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరంసూళ్లూరుపేట పట్టణంలోని 17వ వార్డులో కౌన్సిలర్ మీజూరు రామకృష్ణారెడ్డితో కలిసి జరుగుతున్న పారిశుధ్య పనులను ఎమ్మెల్యే సంజీవయ్య కి వివరించారుపట్టణంలోని మురుగు నీరు నెర్రీ కాలువలో కలుస్తున్నాయని ఎమ్మెల్యే కి విన్నవించిన రైతులు. వెంటనే పట్టణంలో మురికి నీరు కాలంలో కలవకుండా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ శానిటేషన్ అధికారికి ఆదేశాలు ఎమ్మెల్యే జారీ చేశారు. అలాగే హెూలీ క్రాస్ కూడలి నుంచి చెంగాలమ్మ గుడి వద్ద వరకు ఉన్న రోడ్లను తక్షణమే మరమ్మత్తులు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వెంట ఎక్స్ డీసీఎంఎస్ డైరెక్టర్ జెట్టి వేణు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్ మీజూరు రామకృష్ణా రెడ్డి,జెసిఎస్ కన్వీనర్ అయిత శ్రీధర్, రాఘవ,మల్లి శ్రీనివాసులు, అలవల సురేష్,బాబు రెడ్డి, అల్లూరు రమేష్ రెడ్డి, బద్దిపూడి మోహన్ రెడ్డి,చిలక యుగంధర్ ,కోడూరు రాజశేఖర్, సర్పంచ్ ఏద్దల చిన్న రాజా, నెల్లిపూడి చెంగయ్య కమతం గోవర్ధన్, రంజిత్, ఎస్వీ రమణయ్య, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న మరో తుపాన్ హెచ్చరిక



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్‌కు మరో తుపాన్ ముప్పు పొంచి ఉంది. ఈ నెల 16న బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు.ఉపరితల ఆవర్తనం ఈ నెల 18న అల్పపీడనంగా మారనుంది. అల్పపీడనం భారీ తుపాన్‌గా మారి శ్రీలంక, తమిళనాడుతో పాటు ఏపీ వైపు కూడా పయనించే అవకాశం ఉంది. తుపాన్ ప్రభావంతో ఏపీలో ఈ నెల 21 నుంచి 27 వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు వాతావరణశాఖ అధికారులు.ఇప్పటికే మిగ్‌జాం తుపాన్‌తో అతలాకుతలమైన ఏపీకి.. మరో తుఫాన్ ముప్పు పొంచి ఉండటంతో జనం తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మిగ్‌జాం మిగిల్చిన విషాదం మరువక ముందే మరో తుఫాన్ ఎఫెక్ట్ అనే వార్త రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. మిగ్‌జాం తుపాను ప్రభావంతో ఇప్పటికే ఏపీలో చేతికొచ్చిన పంట నీటమునిగి రైతులు తీవ్లరంగా నష్ట పోయారు. ఇప్పుడు మరో తుపాన్ ముంచుకొస్తుందనే వార్త అన్నదాతలను భయాందోళనకు గురిచేస్తుంది.ఏపీకి మరో తుపాన్ ముప్పు పొంచివుండటంతో అటు అధికారులు అప్రమత్తమయ్యారు. తుపాన్ ను ఎదుర్కొనేందుకు అధికారయంత్రాంగం చర్యలు చేపట్టింది. తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ సూచనలు జారీ చేస్తున్నారు అధికారులు.

# కార్తీక వన భోజన మహెూత్సవం లో సిటీ ఎమ్మెల్యే అనిల్.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని నవాబుపేట శివాలయంలో అర్చక బృందం ఏర్పాటు చేసిన కార్తీక వన భోజన మహెూత్సవం, అలాగే పల్లిపాడు గాంధీ ఆశ్రమంలో విశ్వబ్రాహ్మణ కార్తీక వన భోజన మహెూత్సవ కార్యక్రమాలలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్తీక వన భోజన కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం గాంధీ ఆశ్రమంలో ఉన్న మహాత్మా గాంధీ, పొణకా కనకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసినివాళు లర్పించారు. కార్తీకమాసం సందర్భంగా కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆ పరమేశ్వరుని కృపాకటాక్షాలు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కి, నగర ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దామవరపు రాజశేఖర్, పోట్లూరి రామకృష్ణ ఆచారి, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు ఇలపాక శివకుమార్ ఆచారి, ఖజానా శేషయ్య ఆచారి పాల్గొనారు.

## జాతీయ తైక్వాండో పోటీల్లో అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ .





**నెల్లూరు మేజర్ న్యూస్:** జాతీయ తైక్వాడ్ పోటీలలో అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపి పథకాలను కైవసం చేసుకున్నారు ఆదివారం బెంగళూరు లో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో 8 రాష్ట్రాల నుండి 300 పాఠశాలల నుండి 1800 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు . ఈ టోర్నమెంట్‌లో అదానీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు పాల్గొని గోల్డ్, సిల్వర్ %do% కాంస్య పతకాలను కైవసం చేసుకోవడం పట్ల ప్రిన్సిపల్ సిరియాల సత్యనారాయణ హర్ష వ్యక్తం చేశారు. అలాగే అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జి జె రావు కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి వేణుగోపాల్ ఇతర ఉన్నతాధికారులు విజేతలను అభినందించారు. అదాని వరల్డ్ స్కూల్ నుంచి పాల్గొన్న ఐదు మంది విద్యార్థు లు పథకాలు సాధించడం విశేషం. లాస్య ప్రియ అండర్ (14) 44 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించగా అసువినేష్ అండర్ (14) 61 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ విజేతగా నిలవడం జరిగింది. అలాగేసోమిని రజత పతకం, గురుత్తమ్- రజత పతకం,ప్రణయ్ - కాంస్య పతకం సాధించడం జరిగింది.